క్లుప్తంగా

కుష్టు వ్యాధిపై అవగాహన

లక్ష్మణచాంద: మండలంలోని మల్లాపూర్‌లో శుక్రవారం కుష్టు వ్యాధిపై వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. లక్ష్మణచాంద పీహెచ్‌సీ హెచ్‌ఈఓ హరికుమార్‌గౌడ్ మాట్లాడుతూ వ్యాధి వ్యాప్తి విధానం, ఇంకుబేషన్ కాలం, లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య సహాయ కార్యకర్త శివకృష్ణ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి


నాయిడి ప్రసాద్

లక్ష్మణచాంద: గుండెపోటుతో న్యాయవాది మృతి చెందిన ఘటన మండలంలోని రాచాపూర్ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రాచాపూర్ గ్రామానికి చెందిన నాయిడి ప్రసాద్ (35) తమ పొలంలో నాటు వేయించేందుకు కుటుంబసభ్యులతో కలిసి వెళ్లాడు. అలసటగా అనిపించడంతో కాసేపు పొలం వద్దే పడుకున్నాడు. అనంతరం ఇంటికి రాగా మధ్యాహ్నం గుండెపోటుతో కుప్పకూలాడు. దీంతో కుటుంబసభ్యులు నిర్మల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రసాద్ గతంలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేయగా.. ఏడాదిగా ఇంటి వద్దే ఉంటూ వ్యవసాయం చేస్తున్నాడు. మృతుడికి భార్య సాయవ్వ, పదేళ్లలోపున్న కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పరీక్షల వేళ ప్రణాళికతో చదవాలి


పరీక్ష ప్యాడ్లు అందిస్తున్న మోహన్‌రావు

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్, వానల్‌పాడ్, కోతల్‌గాం గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మోహన్‌రావ్ పటేల్ ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం మోహన్‌రావు పటేల్ పరీక్షప్యాడ్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పరీక్షల వేళ టీవీ చూడటం తగ్గించి ధ్యానం చేస్తూ ప్రణాళికతో చదువుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

మురుగునీరు మళ్లించాలి

కుంటాల: మండలంలోని కల్లూరు నుంచి బూరుగుపల్లి (కె) గ్రామస్తులు వ్యవసాయ పనులకు వెళ్లే రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగు నీటిని మళ్లించాలని కోరుతూ కల్లూరు, బూరుగుపెల్లి(కె) రైతులు శుక్రవారం కుంటాల తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్ కు వినతిపత్రం అందజేశారు. గ్రామం నుంచి వచ్చే మురుగు నీటితో రోడ్డంతా బురదమయంగా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

హెల్మెట్లు పంపిణీ


హెల్మెట్లు అందిస్తున్న ఎస్సై సందీప్

దిలావర్‌పూర్: జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిర్గాపూర్ బస్టాండ్ ప్రాంతంలో వాహదారులకు ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై సందీప్ అవగాహన కల్పించారు. ఈసందర్భంగా గన్నారపు భూమయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు సూర్య సమకూర్చిన 15 హెల్మెట్లను ఎస్సై ద్విచక్రవాహదారులకు అందజేశారు. కాల్వ ఆలయ కమిటీ చైర్మన్ పూజారం మహేశ్, సతీశ్, మహేశ్, ప్రసాద్, నర్సయ్య, వాహదారులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

నిర్మల్‌రూరల్: జిల్లాకేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వార్షికోత్సవ పోస్టర్లను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో నిర్వాహకులు ఆవిష్కరించారు. విశ్వబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు కోటగిరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ముప్పిడి రాకేశ్ మాట్లాడారు. ఈనెల 11న రథోత్సవం, 12న స్వామివారి కల్యాణోత్సవం నిర్వహిస్తామని.. భక్తులు వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సుద్దాల సత్యనారాయణ, కోటగిరి గోపి, రాము, పరమేశ్వర్, శ్రీరామోజు నరేశ్, గౌతమ్, గణేశ్, నరేశ్, పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల: మండలంలోని అందాకూర్ గ్రామ మాజీ సర్పంచ్ కొత్తపల్లి బుచ్చన్న తల్లి కొత్తపల్లి నర్సమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి మృతికి కారణాలు తెలుసుకున్నారు. సోలంకి భీంరావు, పిప్పెర వెంగల్‌రావు, నవీన్, ప్రశాంత్ ఉన్నారు.

వైభవంగా కుంకుమార్చన


కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఖానాపూర్: పట్టణంలోని సాయిబాబా ఆలయ 28వ వార్షికోత్సవంలో భాగంగా భక్తులు శుక్రవారం సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. ఈసందర్భంగా పండితులు రామోజుల రామకృష్ణ శర్మ, శశిధర్ శర్మ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు జరిపించారు. అంతకుముందు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నదానం కోసం 40క్వింటాళ్ల బియ్యం కొనుగోలుకు రూ.రెండు లక్షలను సమకూర్చాగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు అంకం రాజేందర్, ప్రదీప్ తదితరులు ఉన్నారు.


రూ.రెండు లక్షలు అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

మండలస్థాయి సైన్సు పోటీల్లో ప్రతిభ

తానూరు: మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం మండలంలోని పదోతరగతి విద్యార్థులకు భౌతికశాస్త్రంపై ప్రతిభా పోటీలు నిర్వహించారు. ఆన్‌లైన్ విధానంలో రాసిన పరీక్షల్లో ప్రథమస్థానంలో ప్రవీణ్‌కుమార్(భోసి), ద్వితీయ స్థానంలో బి.గాయత్రి(భోసి), తృతీయ స్థానంలో ఎస్.అఖిల (ఎల్వి) నిలిచిన జిల్లాస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు సుదర్శన్, మాధవ్‌రావ్, శ్రీనివాస్, వందన, సంజయ్, గంగాసాగర పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భౌతిక రసాయన శాస్త్రంపై మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. ప్రథమస్థానంలో సంజన(మన్మద్ పాఠశాల), ద్వి తీ య స్థానంలో సాయితేజ(రాజూర పాఠశా ల), తృతీయస్థానంలో అభినయ(మన్మద్ పా ఠశాల)నిలిచినట్లు నిర్వాహకులు దేవేంద ర్ తెలిపారు. ఉపాధ్యాయులు నరేందర్, ప్రవీ ణ్‌కుమార్, ప్రశాంత్, కాశీరాం, శ్రీనివాస్ రావు, అర్చన, రాధిక ఉన్నారు.

దస్తురాబాద్: విద్యార్థులు కంప్యూటర్ ఉపయోగించే విధానంపై అవగాహన పెంచుకోవాలని ఎంఈవో గంగాధర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండలంలోని పాఠశాలల విద్యార్థులకు భౌతిక, రసాయన శాస్త్ర అంశాలపై పోటీలు నిర్వహించారు. ప్రథమ స్థానంలో ఆడెపు హారిక, ద్వితీయ స్థానంలో జక్కుల మానస, తృతీయ స్థానంలో లక్ష్మి నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా, మండల ఇన్‌చార్జులు జొన్నల రవిందర్, బచ్చు శ్రీనివాస్ తెలిపారు. ఉపాధ్యాయులు ఆత్రం కేశవ్, కోటేశ్ తదితరులు పాల్గొన్నారు.


తానూరు : పరీక్షకు హాజరైన విద్యార్థులు


లోకేశ్వరంలో విజేతలతో ఉపాధ్యాయులు

క్రాస్‌రోడ్డు వద్ద బస్సులు ఆపాలని రాస్తారోకో

ముధోల్: మండలంలోని తరోడ పంచాయతీ పరిధిలోని సేవాలాల్ తండా వెళ్లేందుకు ముధోల్–భైంసా ప్రధాన రహదారి(క్రాస్‌రోడ్డు)పై ఆర్టీసీ బస్సులు ఆగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని శుక్రవారం తండావాసులు రాస్తారోకో చేశారు. వివరాల్లోకి వెళితే.. ముధోల్ నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలో, క్రాస్‌రోడ్డు నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజనతండాకు వెళ్లేందుకు క్రాస్‌రోడ్డు వద్ద బస్సులు ఆపకపోవడంతో తండావాసులు ఇబ్బంది పడుతున్నారు.

మరోవైపు ఎక్స్‌రోడ్డు వద్ద యూటర్న్(డివైడర్) ఏర్పాటు చేయక పోవడంతో కిలోమీటర్ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. ఈ విషయమై పలుమార్లు రోడ్డు గుత్తేదారుతోపాటు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని తండావాసులు రాస్తారోకోకు దిగారు. దీంతో ఇరువైపులా కిలోమీటర్ మేర వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ముధోల్ సీఐ మల్లేశ్, ఎస్సై సంజీవ్ అక్కడకు వెళ్లి తండా వాసులకు నచ్చజెప్పారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరింపజేస్తామని సీఐ, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్ హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు.


తండావాసులకు నచ్చజెబుతున్న సీఐ మల్లేశ్


నిలిచిపోయిన వాహనాలు

గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించాలి

లక్ష్మణచాంద: అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటిస్తూ గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భాగ్యవతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మల్లాపూర్‌లో ఆయా గ్రామాల అంగన్‌వాడి టీచర్లతో ఐసీడీఎస్ సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఇటీవల ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన సూపర్‌వైజర్‌ను, బీఎల్‌వోగా ఎంపికై న అంగన్‌వాడి టీచర్ పద్మను సన్మానించారు.


సూపర్‌వైజర్‌తో అంగన్‌వాడీ టీచర్లు

కుటుంబానికి సాయం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని సోమవార్‌పేట్‌కు చెందిన సరస్వతి అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం బాధిత కుటుంబాన్ని అయ్యప్ప సేవా సమితి సభ్యులు పరామర్శించారు. ఈసందర్భంగా సమితి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం, నెలరోజులకు సరిపడా కిరాణ సామగ్రి అందించారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు సాదం ఆనంద్, జాప ప్రకాశ్, జిందం గోవర్ధన్, అడప నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు పంపిణీ

కుంటాల: మండలంలోని రైతులకు కావాల్సిన ఫాస్ఫరస్ పాలిబ్యులేషన్ జీవన ఎరువు బస్తాలను శుక్రవారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో రైతులకు పంపిణీ చేశారు. 10 కిలోల బస్తా రాయితీ పోను రూ.200కు విక్రయిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఏవో విక్రమ్, ఏఈవోలు గణేశ్, శ్రీనివాస్, చైతన్య, హర్షిత పాల్గొన్నారు.

సన్మానం

ఖానాపూర్: పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ ఫౌజియా బేగం భర్త షబ్బీర్‌పాషాను శుక్రవారం మదీనా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఐదేళ్ల కాలంలో కౌన్సిలర్ దంపతులు ప్రజలకు అందుబాటులో ఉండి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పహీం, అథర్, ఆసిఫ్ అలీ, సలీంఖాన్, అమీరుద్దీన్, షాకీర్, కమర్, కలీం, అబ్బు ఉన్నారు.

నిర్మల్‌లో బీసీసంఘం అధ్యక్షుడికి..

నిర్మల్‌చైన్‌గేట్: ఇటీవల బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పొన్నం నారాయణగౌడ్‌ను జిల్లా కేంద్రంలో శుక్రవారం బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని నారాయణగౌడ్ పేర్కొన్నారు.

హెచ్‌ఐవీపై అవగాహన

ఖానాపూర్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఐసీటీసీ కౌన్సిలర్ రామచంద్రుడు ఆధ్వర్యంలో హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం ఉచితంగా మందులు అందిస్తుందని పేర్కొన్నారు. ప్రేమల, విమల, తదితరులు ఉన్నారు.

బీజేపీ అధ్యక్షుడికి సన్మానం

లక్ష్మణచాంద: బీజేపీ మండలాధ్యక్షుడిగా మండలంలోని తిర్పెల్లి గ్రామానికి చెందిన గాండ్ల చిన్నయ్య నియమితులయ్యారు. శుక్రవారం మండలంలోని చామన్‌పెల్లికి చెందిన అతడి మిత్రులు చిన్నయ్యను తన నివాసంలో కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో న్యాయవాది కొమ్మోజి రమణ, కొమ్మోజీ నవీన్‌కుమార్, పడిగెల గంగాధర్, బొమ్మెన రాజేందర్, కుంటాల శ్రీనివాస్, బొమ్మెన మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు

కుంటాల: గణతంత్ర వేడుకల్లో భాగంగా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకీ షర్మిల చేతుల మీదుగా కుంటాల చెందిన కానిస్టేబుల్ హరీశ్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ ఇటీవల ఉత్తమ ఉద్యోగులుగా పురస్కారం అందుకున్నారు. శుక్రవారం వీరిని కుంటాలలో విక్టరీ కాలనీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో మాగామ నాగరాజు, గంగాభూషణ్, బోగ గోవర్ధన్, బోగ గజేందర్, శేఖర్, చందు, ఉదయ్, రాకేశ్, సక్రపు శ్రీనివాస్, ఎస్.గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన నాయకులు

కడెం: తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రొడ్డ ప్రభాకర్‌ను నేతకాని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గె వెంకటేశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా తన కార్యాలయంలో తహసీల్దార్‌ను శాలువాతో సన్మానించారు. ఇందులో గంగాధర్, ధర్మయ్య, రాజశేఖర్, తదితరులున్నారు.

విజ్ఞాన యాత్రలో విద్యార్థులు

లక్ష్మణచాంద: ఫీల్డ్ ట్రిప్పులో భాగంగా మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం, హైదరాబాద్‌లోని ఆర్ట్స్ కళాశాల, బిర్లామందిర్‌ను సందర్శించారు. ఈసందర్భంగా వాటి చరిత్రను ఉపాధ్యాయులు వివరించారు. విహారయాత్రలతో విజ్ఞానం పెరుగుతుందని పేర్కొన్నారు. హెచ్‌ఎం రాజునాయక్, ఉపాధ్యాయులు అశోక్, హంసలత తదితరులు ఉన్నారు.

సన్మానం

భైంసాటౌన్:కుంటాల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జీవన్‌రావు ఏఎస్సైగా పదోన్నతి పొందాడు. దీంతో పట్టణంలో ఆయన్ను పలువురు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గౌతం పింగ్లే, రఘువీర్, అంబేద్కర్ సంఘం నాయకుడు గిరిధర్ జంగ్మే, భోజన్న, రాములు, బోసి కిషన్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు తాలోడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడి రాజీనామా

కడెం: బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మొహమ్మద్ గౌసొద్దీన్ తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతోనే పార్టీని వీడుతున్నానని.. రాజీనామా లేఖను బీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్యా జాన్సన్‌నాయక్‌కు పంపినట్లు పేర్కొన్నారు.

అమ్మిన భూములు తిరిగివ్వమనడం విడ్డూరం

- పెరల్స్ సంస్థ ప్రతినిధులు

నిర్మల్‌రూరల్: పెరల్స్ ఆగ్రోటిక్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థకు గతంలో అమ్మిన భూములను తిరిగి ఇవ్వాలని రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉందని సంస్థ ప్రతినిధులు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాట్లాడారు. సంస్థలో పెట్టుబడి పెట్టిన కస్టమర్ల సొమ్ము ద్వారా 1983 నుంచి 2014 వరకు సుమారు 6 వేల ఎకరాలను జిల్లాలోని సారంగాపూర్, కుంటాల, నర్సాపూర్, దిలావర్‌పూర్, ముధోల్, తానూర్, భైంసా మండలాల్లో సంస్థ భూములు కొనుగోలు చేసిందని వివరించారు. నాటి నుంచి నేటి వరకు భూములు కంపెనీ ఆధీనంలోనే ఉన్నాయన్నారు. 2014లో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కంపెనీ కార్యకలాపాలను నిలిపివేసిందన్నారు. అనంతరం ఆస్తులన్నీ సీబీఐకి అటాచ్ చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కొన్ని రోజుల క్రితం దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ ఆక్షన్ ద్వారా 113 ఆస్తులను న్యాయబద్ధంగా అమ్మి, ఆ సొమ్మును నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న కస్టమర్లకు తిరిగి చెల్లించామన్నారు. జిల్లాలో గతంలో కంపెనీకి భూములను అమ్మిన రైతులు తిరిగి ఇవ్వాలని కోరడం సరికాదన్నారు. జిల్లాలో కొంత మంది వ్యక్తుల ప్రోత్సాహంతో రైతులు భూములు అడుగుతున్నారన్నారు. సుప్రీంకోర్టు కేసులో ఉన్న భూములపై రైతులను రెచ్చగొట్టి ప్రోత్సహిస్తున్న వారిపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో సంస్థ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కొత్త శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కోశాధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంస్థ ప్రతినిధులు

విద్యార్థులకు నైతిక విలువలు బోధించాలి

సోన్: విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు బోధించాలని ఎంఈఓ తొడిశెట్టి పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం మండలంలోని కడ్తాల్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రులకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు చిన్నప్పటి నుంచే కష్టపడటం అలవాటు చేయాలన్నారు. అనంతరం తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజ చేశారు. హెచ్‌ఎం ప్రభాకర్, రమేశ్‌బాబు, విజయవాణి మంగమ్మ, రాధ, శైలజ, జ్యోతి, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.


పాదపూజ చేస్తున్న విద్యార్థులు

అప్రమత్తతతో ప్రమాదాల నివారణ

భైంసాటౌన్: డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో అప్రమత్తంగా ఉంటే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని ఎంవీఐ దూప్‌సింగ్ అన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపవద్దని, సెల్‌ఫోన్ డ్రైవింగ్ ప్రమాదకరమని పేర్కొన్నారు. అనంతరం పలువురు ఉత్తమ డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు అందించి శాలువాలతో సన్మానించారు. డీఎం హరిప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత, హెడ్ కానిస్టేబుల్ భగవంత్‌రావు, ఉద్యోగులు పాల్గొన్నారు.


ఉత్తమ డ్రైవర్‌కు ప్రశంసాపత్రం ఇస్తున్న ఎంవీఐ

నీటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

లోకేశ్వరం: గ్రామాల్లో నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు నీరందించాలన్నారు. మురుగుకాల్వలను శుభ్రం చేయించి ఇంటింటికీ నల్లానీటిని అందించాలని పేర్కొన్నారు. ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, ఏపీవో జగన్నాథ్, ఈసీ అనిల్ పాల్గొన్నారు.

కుంటాల: వేసవి దృష్ట్యా గ్రామాల్లోని తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఎంపీవో ఎంఏ రహీంఖాన్ పేర్కొన్నారు. శనివారం నుంచి పది రోజులపాటు మిషన్ భగీరథ పథకంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు. ఈమేరకు శుక్రవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. భగీరథ నీరు అందుతున్న ఇళ్ల వివరాలు సేకరించాలని సూచించారు. సమావేశంలో భగీరథ ఏఈ దత్తురాం పటేల్, గ్రిడ్ ఏఈ కమల్, కార్యదర్శులు, భగీరథ సిబ్బంది పాల్గొన్నారు.


లోకేశ్వరం: మాట్లాడుతున్న ఎంపీడీవో వెంకటరమేశ్

వాసవీమాత ఆలయంలో పూజలు

సోన్: మండలంలోని సాకేర గ్రామ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతి కార్యక్రమాలు జరిపించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అమెడ కిషన్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం యంగ్ ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో పులిహోర, పండ్లు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మాదిరి తెలంగాణలోనూ ప్రభుత్వం అధికారికంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నాని, జొన్నల రాజు, ఉత్తూర్ వినీత్, శివ, రంజిత్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.


సోన్ : ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

కొనసాగుతున్న సప్తాహం

ముధోల్: మండలంలోని చించాలలో గ్రామస్తుల ఆధ్వర్యంలో అఖండ హరినామ సప్తాహం కొనసాగుతోంది. శుక్రవారం కాగడ హారతులతో వీధుల గుండా శోభాయాత్ర చేశారు. శనివారం సప్తాహం ముగియనున్నట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు ఐక్యంగా ఉంటూ 25 ఏళ్లుగా ఆధ్యాత్మిక భావనలు పెంపొందిస్తున్నారు.


శోభాయాత్రగా వెళ్తున్న గ్రామస్తులు

ప్రజల భద్రత కోసమే కార్డన్‌సెర్చ్

ఖానాపూర్: ప్రజల భద్రత కోసమే పోలీసుశాఖ ఆధ్వర్యంలో కార్డన్‌సెర్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఖానాపూర్ సీఐ సైదారావు, ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు. శుక్రవారం రాత్రి పట్టణంలోని గాంధీనగర్‌లో కార్డన్‌సెర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పత్రాలు సరిగా లేని ఆటో, 43 ద్విచక్రవాహనాలు పట్టుకున్నట్లు పేర్కొన్నారు. కడెం ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.


గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ సైదారావు

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

భైంసాటౌన్:పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.నారాయణ్ పటేల్ శుక్రవారం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని పలువురికి రూ.10లక్షల విలువైన చెక్కులు అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో లోకేశ్వరం, ముధోల్ యూత్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మహ్మద్ షఫీ, అష్ట శ్రీనివాస్, ఓం ప్రకాశ్, శ్రీనివాస్, నరేందర్, ప్రకాష్, సదాశివ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందిస్తున్న నారాయణ్‌రావు పటేల్